# అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 15 ఫిబ్రవరి 2023 పేజీలు : 04


## 12వ రోజు వెంకటాపురం నుంచి భీమ్ కోలన వరకు కొనసాగిన శ్రీశైలం పాదయాత్ర

**- కొండలలో శివనామ గానంతో శివ భక్తుల నడుమ ముందుకు వెళ్తున్న పిజెఆర్ - రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం - టిడిపి సీనియర్ నేత పిజెఆర్**

పాదయాత్రలోని దృశ్యాలు

**అనంతపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా నుంచి మహా పుణ్యక్షేత్రం శ్రీశైలానికి నిర్వహించిన పాదయాత్ర 12 రోజులు పూర్తి చేసుకుందని పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ఫిబ్రవరి 3న అనంతపురం జిల్లా నుంచి శ్రీశైలానికి నిర్వహజంచిన పాదయాత్ర 12వ రోజు మంగళవారం వెంకటాపురం నుంచి భీమ్ కొలను వరకు పాదయాత్ర కొనసాగింది. అనంతరం జీవానందరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం టూ శ్రీశైలం వరకు 300 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, 12 రోజులు పాదయాత్ర పూర్తి చేసుకున్నామని పాదయాత్ర ముఖ్య ఉద్దేశం లోక కళ్యాణార్థం కోసం, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి, రైతన్నలందరూ సంతోషంగా ఉండాలని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర చేస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన నడుస్తోందని, అభివృద్ధి పాలన రావాలంటే నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. నల్లమల అడవుల్లో శివనామ గానంతో శివ భక్తులు శివస్వాములు వేల సంఖ్యలో పాదయాత్ర చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెండు రోజుల్లో శ్రీశైలంకి చేరుకుంటామన్నారు. శ్రీశైలంకి వచ్చిన భక్తాది భక్తుల కోసం నేటి నుంచి అన్న సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఐదు రోజులపాటు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భక్తులకు అన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## లేపాక్షిలో ఏపి టూరిస్టు పోలీసుస్టేషన్ ప్రారంభం

**- పర్యాటకులు మరియు భక్తుల సౌకర్యార్థమే టూరిస్టు పోలీసుస్టేషన్**
**- జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్**

వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న సిఎం, టూరిజం పోలీసుస్టేషన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్‌పి

**లేపాక్షి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో మంగళవారం ఏపి టూరిస్టు పోలీసుస్టేషన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిచే తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి విడియోకాన్ఫరెన్స్ వర్చువల్ విధానం ద్వారా లేపాక్షిలో జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్‌పి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 21 పర్యాటక ప్రాంతాల్లో టూరిస్టు పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేశారని, అందులో భాగంగా లేపాక్షిలో కూడా ముఖ్యమంత్రిచే వర్చువల్ విధానంలో ఆవిష్కరణ జరిగిందన్నారు. ఈ టూరిస్టు పోలీసుస్టేషన్‌లో ఒక ఎఎస్ఐ ఆధ్వర్యంలో నలుగురు పోలీసులు రోటేషన్ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ భద్రత పరంగా సేవలు అందిస్తారన్నారు. ఏదైనా ఆపద, ప్రమాదం జరిగిన సమయాల్లో అప్రమత్తంగా భద్రతే ప్రధానంగా సేవలందిస్తామన్నారు. వచ్చే పర్యాటకుల భద్రత, సేవాభావంపై దృష్టి సారిస్తామన్నారు. లేపాక్షి దర్శనార్థం సామాన్య భక్తులే కాకుండా ప్రజాప్రతినిధులు, విఐపిలు అత్యధిక సంఖ్యలో వస్తూ పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో వారందరికి పూర్తి స్థాయిలో భద్రత నేపథ్యంలో ఈ టూరిస్టు పోలీసుస్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. అనంతరం లేపాక్షి ఆలయకమిటీ సభ్యులు, గ్రామపెద్దలు అందరూ కలిసి ఈ టూరిస్టు పోలీసుస్టేషన్ ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు డిఎస్‌పి యశ్వంత్, హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, ఎస్ఐ మునీర్‌అహ్మద్, పోలీసులు, జిఎంఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌తో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

**- ప్రశ్నించే దమ్ము ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి లేదు - సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ**

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణంతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ప్రశ్నించే దమ్ము, ధైర్యం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి లేదన్నారు. సిపిఐ రాష్ట్ర బృందం ప్రాజెక్ట్‌ల పరిశీలనలో భాగంగా మంగళవారం గుంతకల్లుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బిటి పక్కీరప్ప భవన్‌లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, ఏపి వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్నాటకలో త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులతో పాటు నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్ పూర్తయితే ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టుకు రాష్ట్ర వైసిపి నాయకుల చేతగాని తనం వల్ల నిధులు మంజూరు కావడంలేదన్నారు. అలాగే తుంగభద్ర ప్రాజెక్ట్‌లో పూడిక పేరుకపోయి వంద టిఎంసిలకు సామర్థ్యం లేకుండా పోయిందన్నారు. వెనుకబడిన ప్రాంతాలైన కడప, కర్నూల్, చిత్తూరు జిల్లాలకు సక్రమంగా అందాల్సిన నీటి వాటా అందడంలేదన్నారు. అలాగే హెచ్‌ఎల్‌సి కాలువ 42 టిఎంసిల సామర్థ్యం గల కాలువలో 32 టిఎంసిల నీరు మాత్రమే వుందన్నారు. ప్రతిపక్ష హోదాలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని ఆయన గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా హెచ్‌ఎల్‌సి కాలువ మరమ్మతులపై రాజకీయపార్టీలు ఉద్యమాలు చేస్తున్నా మరమ్మతులకు నోచుకోవడంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్ట్‌లు పరిశీలించి సమస్యలపై విజయవాడలో అన్ని రాజకీయ, రైతు, ప్రజాసంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అలాగే మార్చిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. అంతేకాకుండా కేంద్ర జలనరులశాఖామంత్రిని కలిసి ఏపిలోని ఇరిగేషన్ సమస్యలపై విన్నవించనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అప్పులమంత్రిగా పేరుగడించారని ఎద్దేవా చేశారు. ప్రతి నెలా ఢిల్లీకి పోయి జోలె పట్టడం తప్పా ఆయన చేసింది ఏమిలేదన్నారు. ఫిబ్రవరి నెలలో 5 వేల కోట్లు అప్పు తెచ్చి మళ్లీ కేంద్ర ఆర్థిక మంత్రి వద్దకు 10 వేల కోట్లు అప్పు అడగడం ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వనజ, బి.ఈశ్వరయ్య, హరినాథ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గిడ్డయ్య, ఏపి వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి ఆవుల శేఖర్, రైతు సంఘం నాయకులు కాటమయ్య, రంగనాయుడు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడండి

**- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, హాజరైన వివిధ శాఖల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నిర్వహించే పబ్లిక్‌పరీక్షల్లో ఎటువంటి లోటు పాట్లకు తావులేకుండా శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌నందు వివిధ శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణ ప్రక్రియ విజయవంతం అగుటకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలలో లైట్లు, టాయిలెట్స్, డెస్క్‌ల ఏర్పాట్లు, అలాగే పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు పూర్తి అయిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలు జరగనుండగా, ఈ నెల 15న నైతిక విలువలు మరియు మానవ విలువల పరీక్ష, 17న పర్యావరణ విద్య అంశంపై మొదటి సంవత్సరం పరీక్ష, ఈనెల 20 నుండి మార్చి 7 వరకు ఒకేషనల్ మొదటి, రెండవ సంవత్సరపు ప్రాక్టీకల్ పరీక్షల నిర్వహణ, ఈ నెల 26 నుండి మార్చి 7వరకు ఒకేషనల్ మొదటి, రెండవ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్న తరుణంలో ఎలాంటి అలసత్వం వహించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 15, 17 తేదీలలో నిర్వహించే పరీక్షలకు ఖచ్చితంగా హాజరు కావాల్సి ఉంటుందని, గైర్హాజరైన విద్యార్థులను "నాట్ క్వాలిఫైడ్"గా పరిగణించబడతారన్నారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు నైతికత-మానవ విలువల పరీక్షలు 133కేంద్రాల్లో ఉంటాయని, ప్రాక్టికల్స్ పరీక్షలు రెండు విడతలుగా ఉదయం 09:00 గంటల నుండి 12:00 గంటల వరకు మధ్యాహ్నం 02:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు, అలాగే ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు థీరీ పరీక్షలు ఉంటాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు తూ.చ.తప్పకుండా పాటించాలని, నిబంధలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లు తీసుకురావద్దని హెచ్చరించారు. పరీక్షల్లో చుట్టు ప్రక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లు, మూసివేసే విధంగా కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో మొదటి సంవత్సరం చదువుతున్న 9307 మంది, రెండవ సంవత్సరం చదువుతున్న 12,597 మంది విద్యార్థులు మొత్తం 21,904 మందికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ప్రాక్టికల్ పరీక్షలకు 56, థీరీ పరీక్షలకు 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులందరూ తమ తమ పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయం కంటే అరగంట ముందగా చేరుకోవాలని, పరీక్షలు జరిగే ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసే విధంగా పోలీస్ బందోబస్తుతో చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్ హోదా గల అధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్‌గాను, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న మరియు జవాబు పత్రాలను పూర్తి భద్రతతో ఎస్కార్ట్ ద్వారా తరలించాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిమిత్తం వైద్య సిబ్బందితో పాటు అవసరమైన మెడికల్ కిట్‌లు, ఓఆర్‌ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. మున్సిపల్, పంచాయతీ పరిధిలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద సంబంధిత శాఖల అధికారులు పారిశుద్ధ్యపనులు చేపట్టాలని, పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా అవసరం మేరకు ఆయా రూట్లలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో యధావిధిగా జరిగే ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఇసి కన్వీనర్ మరియు ఆర్ఐఒ డా.సి.సురేష్‌బాబు, డివి ఈవో ఎ.రఘునాథ్ రెడ్డి, ఎఒ జి.వెంకట్రావు, ఆర్‌టిసి ఆర్‌ఎం మధుసూధన్, డిఎఒ డా.కృష్ణయ్య, ట్రాన్స్-కో డి.ఇ.శరవరన్ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యంపై ఆర్డీటి చూపుతున్న శ్రద్ధఎనలేనిది

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సీనియర్ వైస్ ప్రసిడెంట్ మంగిశెట్టి ప్రవీణ్ -30లక్షల విలైన వైద్యపరికరాలు అందజేత**

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాంచూఫెర్రర్

**బత్తలపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

చిన్నపాటి వైద్యుడు కూడా అధిక ఫీజులు వసూలు చేసి పేదవారిని దోచుకుతింటుంటే కార్పొరేట్‌స్థాయి వైద్యాన్ని నామమాత్రపు ఫీజులో పేద ప్రజలకు అందిస్తున్న ఆర్డీటి సంస్థ గొప్పతనమని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నెల్లూరు, రాయలసీమ జిల్లాల సీనియర్ వైస్ ప్రసిడెంట్ మంగిశెట్టి ప్రవీణ్ కొనియాడారు. మంగళవారం బ్యాంకు తరపున ఆర్డీటి ఆసుపత్రికి అవసరమైన రూ. 30లక్షలు విలువ చేసే వైద్య పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్డీటి ప్రోగ్రాం డైరక్టర్ మాంచోఫెర్రర్‌తో పాటు వెంకటచంద్రారెడ్డి బ్యాంకు రీజనల్ మేనేజర్, రాజారెడ్డి అనంతపురం మేనేజర్, సాగర్‌మూర్తి సంస్థ రీసోర్స్ మొబిలైజేషన్ డైరెక్టర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలో పేదలు, మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయమన్నారు. అంతేకాక విద్య, వైద్యంను కార్పొరేట్ స్థాయిలో అందంచడం గొప్ప విశేషమన్నారు. ప్రభుత్వంతో సమానంగా ఆర్డిక స్వావలంభన దిశగా మహిళలను అడుగులు వేయించడం, గృహనిర్మాణాలు, వ్యవసాయ రంగానికి అవసరమైన చెక్‌డ్యాంలు నిర్మించడం, పాఠశాలలు నిర్మించడం, మౌళిక వసతుల కల్పనతో పాటు పేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు నందించి ఉన్నత శిఖరాలకు చేరేలా ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం, వైద్య సేవలను తక్కువ ఫీజుతో అదించడం గర్వించదడిన విషయమన్నారు. అటువంటి సంస్థ కార్యాచరణలో తమ బ్యాంకు కూడా ఇతోధికంగా పాలు పంచుకోవడం తమకు గర్వంగా వుందన్నారు. తమ బ్యాంకు ప్రైవేటు బ్యాంకులలోనే అగ్రగామిగా కొనసాగుతోందన్నారు. కోట్లాధి మంది కస్టమర్లకు వేలకోట్ల రూపాయలు రుణాలుగా అందించి దేశంలోనే ప్రైవేటు బ్యాంకులలో నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. అర్బన్ కేంద్రాలలోనే తమ బ్యాంకు కార్యకళాపాలు కొనసాగిస్తోందని, అయినా కస్టమర్లకు మెరుగైన సేవలు అందిచడంలో ముందున్నామన్నారు. సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచూఫెర్రర్ మాట్లాడుతూ సంస్థ పలు జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టినా బత్తలపల్లిలోని ఆసుపత్రి ప్రత్యేక స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల వారికి సైతం కరోనా సమయంలో సేవలు అందించడం మరువలేని విషయమన్నారు. వేలాధి మంది రోగులకు సేవలు అందిస్తున్న బత్తలపల్లి ఆసుపత్రికి దాతలు చేసిన సహాయం మరువలేనిదన్నారు. ఎంతో మంది దాతలు అందించిన దాతృత్వంతో ఆసుపత్రిలో పేదలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రాబోయ రోజులలో మరిన్ని సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధంగా వున్నాయన్నారు. ఫండ్ మెబిలైజేషన్ డైరెక్టర్ సాగర్‌మూర్తి మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే రూ. 30లక్షలు విలువ చేసే ఐసియు బెడ్స్ 5, పిఐసియు వెంటిలేటర్లు 1, బిపిఏపి మెషిన్లు 2, మల్టిపారా మోనిటర్లు 3, ఈసిజి మెషిన్లు 2, డిఫైబ్రిలేటర్ విత్ ఏఈడి 1లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అధికారులు అందజేసిన బ్యాంకు అధికారులు అభినందనీయులన్నారు.. రాబోయే రోజులలో మరింత ఎక్కువగా సహాయం చేయాలని బ్యాంకు అధికారులను ఆయన కోరారు. అంతకు ముందు వైద్యపరికరాల ముందు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కత్తిరించి ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రిలేషన్ షిప్ మేనేజర్ యుగేంద్రనాథ్, జిఐబి హెడ్ వినోద్, ఆర్డీటి సంస్థ ఫండ్ మొబిలైజేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగప్ప, ఆసుపత్రి హెచ్‌ఓడిలు డాక్టర్ పాల్, డాక్టర్ దశరథ్, డాక్టర్ మనోహర్, నర్సింగ్ స్కూల్ సూపరిండెంట్ సిస్టర్ శాంతి, ఆసుపత్రి మేనేజర్ పవన్‌కుమార్, మెయిన్‌టెనెన్స్ మేనేజర్ హనుమంతురెడ్డి, అసిస్టంట్ మేనేజర్ శంకర్, హరి, నర్సింగ్ ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో ఇరువురు దారుణహత్య

**- ఒకరు ఎన్ఆర్ఐ, మరొకరు డ్రైవర్**
**- అనుమానాస్పదంగా ఇరువురు గుర్తుతెలియని వ్యక్తులు...?**
**- సిసి హార్డ్‌డిస్క్ పోలీసుల స్వాధీనం..?**

సంఘటనాస్థలంలో దారుణహత్యకు గురైన ఎన్ఆర్ఐ జి.పి.హేమ కోటిరెడ్డి.

కోటిరెడ్డి (దాచినచిత్రం).

**గుంతకల్లు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

గుంతకల్లు పట్టణంలోని 60అడుగుల రోడ్డు, ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని ఓ నివాసంలో మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు ఎన్ఆర్ఐ జి.పి. హేమ కోటిరెడ్డి (75) అతని వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న షెక్షావలి (23)అనే యువకుడులను గొంతుకోసి దారుణంగా హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. సదరు సంఘటన పట్ల పట్టణంలో సంచలనం రేపింది. ఈ సంఘటనపై స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలో నివాసముంటున్న జి.పి. హేమ కోటిరెడ్డి, అతని భార్య డాక్టర్ సరోజమ్మలు ప్రేమవివాహం చేసుకుని ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానంగా వారు అమెరికా దేశంలో నివాసం ఉన్నారన్నారు. కాగా భార్యాభర్తలు ఇరువురు వారి సంతానం పిలుపుతో గత 3మాసాల క్రితం అమెరికాకు వెళ్లి గత 10రోజుల క్రితం ఇండియాకు చేరుకుని హైదరాబాద్‌కు వచ్చి సోమవారం గుంతకల్లుకు అతను ఒంటరిగా చేరుకున్నాడన్నారు. ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రం ఓ ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తమను పాతుగుంతకల్లు ప్రాంతంకు చెందిన రాము అనే వ్యక్తి పంపారని అంటూ ఏవో పేపర్‌లతో కోటిరెడ్డి నివాసం వద్దకు చేరుకుని గేటు వద్ద ప్రత్యక్షసాక్షితో రెడ్డిని కలవాలన్నారని, దీంతో రెడ్డి పిలుపుమేరకు వారిని ఇంటిలోకి పంపారన్నారు. దీంతో ఆయనతో సంభాషిస్తూనే కత్తితో దాడి చేసి గొంతుకోసి దారుణంగా హత్య చేసి బయటకు వస్తుండగా డ్రైవర్ షెక్షావలి అడ్డుకోగా అతనిని దారుణంగా హత్య చేసి పరారీ అయ్యారన్నారు. దీంతో ఇంట్లోనే ఉన్న పనిమనిషి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. దీంతో సంఘటనా స్థలంకు టూటౌన్ పోలీసులు చేరుకుని దారుణహత్యలపై డిఎస్‌పి నరసింగప్పకు సమాచారం అందించగా దీంతో హుటాహుటిన ఆయన అక్కడకు చేరుకుని తనదైనశైలిలో భూవివాదాల, ఆస్థి తగాదాల అన్న కోణంలో విచారణ చేపట్టారు. మృతుడు పట్టణంలో అందరికీ చిరపరిచితుడు కావడంతో సంఘటన దావానలంలా ప్రచారం సాగడంతో సదరు ప్రాంతంలో వివిద పార్టీల శ్రేణులుతో పాటు జనులు గుమిగూడటంతో జనసంద్రంగా మారింది. ఇదిలా ఉండగా మృతుడు షెక్షావలి తండ్రి ఖాజావలి, వహిదాభానుల ఏకైక సంతానం కాగా కోటిరెడ్డి వద్ద గత 10రోజుల క్రితం డ్రైవర్‌గా పనిలో చేరడం, గత 6మాసాల క్రితం వివాహం కావడంతో పాటు భార్య ప్రస్తుతం గర్భవతి అని మృతుని బంధువులు కన్నీరుమున్నీరుగా బోరున విలపిస్తూ పేర్కొన్నారు.

హత్యకు గురైన డ్రైవర్ షేక్షావలి

## నమ్మితే నవ్వులపాలు చేశాడు..!

**- రాయలచెరువు పీహెచ్‌సీలో ఒప్పంద ఉద్యోగి నిర్వాకం**
**- మహిళా సిబ్బంది దుస్తులు మార్చుకుంటుండగా చిత్రీకరణ - స్పందనలో ఫిర్యాదుతో వెలుగులోకి..!**

ఆందోళన వ్యక్తం చేస్తున్న రాయలచెరువు పీహెచ్‌సీ సిబ్బంది

అటెండర్ రహస్యంగా చిత్రీకరించిన గది

సెల్‌ఫోన్ ద్వారా చిత్రీకరణకు అటెండర్ ఉపయోగించిన పెట్టె

**తాడిపత్రి, ప్రభాతవార్త**

నిరుపేద కుటుంబం నుంచి వచ్చాడని, అమాయకునిలా కనిపిస్తాడని, చెప్పిన ప్రతి పని కాదనకుండా చేస్తాడని ఆ ఆసుపత్రి సిబ్బంది మొత్తం ఆప్యాయంగా పలకరించడం,అన్నం తెచ్చి పెట్టడం వంటి చర్యలతో అతన్ని బాగా నమ్మారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తూ అక్క వయసు నుంచి అమ్మ వయసు వరకు ఉన్న మహిళా సిబ్బందిని అవహేళన చేస్తూ దొంగచాటుగా అసభ్యకర చిత్రాలను తన చరవాణిలో బంధించడం స్థానికంగా కలకలం లేపింది. బాధితులైన ఆశా కార్యకర్తలు, నర్సులు, ఏఎన్ఎమ్‌లు వైద్యాధికారికి, డీఎమ్‌హెచ్‌వోకి, స్పందనలోనూ ఫిర్యాదు చేయడంతో బయటి ప్రపంచానికి బహిర్గతమైంది.

**నలభై మంది నమ్మకాన్ని నాశనం చేశాడు..!**

నియోజకవర్గంలో రాయలచెరువు పీహెచ్‌సీ అంటే మంచి పేరుంది. సౌకర్యాలు లేకపోయినా దాతల సహకారంతో అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడ అందుతున్నాయి. అధికారులు, సిబ్బంది అంకితభావం ఈ పీహెచ్‌సీకి మరింత పేరు తెచ్చిపెట్టాయి. ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లు, నర్సులు కలుపుకొని మొత్తం 40 మంది మహిళా సిబ్బంది ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. వీరందరూ దాదాపు 20 గ్రామాల ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. ఇలాంటి పీహెచ్‌సీలో ఒప్పంద ఉద్యోగిగా చేరిన నరేంద్ర అనే యువకుడు అందరికీ తలలో నాలుకలా మెలిగేవాడు. ఈ నెల 9న ఓ దుశ్చర్య ఓ ఆశా కార్యకర్త కంటపడటంతో అతని అసలు స్వరూపం బట్టబయలైంది.

**కొన్ని నెలలుగా సాగుతున్న దుశ్చర్య..!**

సాధారణంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లు, నర్సులు ఇంటి నుంచి విధులకు వచ్చే సందర్భంలో సాధారణ దుస్తుల్లో రావడం పరిపాటి. ఇక్కడికి వచ్చిన తర్వాత వైద్యశాఖకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంటుంది కాబట్టి ఏకరూప దుస్తులు (యూనిఫామ్) ధరించడం తప్పనిసరి. ఈ చర్యలపై కన్నేసిన నరేంద్ర సదరు మహిళా సిబ్బంది దుస్తులు మార్చుకునే నర్సుల గదిలోని మరో చిన్న గదిలో సెల్‌ఫోన్‌ను అమర్చాడు. ఓ అట్టపెట్టెకు రంధ్రమేసి అందులో చరవాణిని ఉంచి మహిళా సిబ్బంది దుస్తులు మార్చుకునే దృశ్యాలను చిత్రీకరించసా

## వివాహ మహోత్సవానికి హాజరైన ఉమామహేశ్వరనాయుడు


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని గోళ్ల శ్రీ కటువ ఆంజినేయస్వామి కళ్యాణ మండపంలో జిల్లా వడ్డెర్ల సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు ఆహ్వానం మేరకు నందిని వెడ్స్-శివకుమార్ వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మీ వైవాహిక జీవితం సాఫీగా సాగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి పక్కన మురికి నీటిలో ఇరుక్కున్నట్రాక్టర్

### - ఆందోళనలో గ్రామస్తులు

మురికి నీటిలో ఇరుక్కుపోయిన ట్రాక్టర్

**బొమ్మనహాళ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఏలంగి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన డ్రైనేజీ లేక పోవడంతో గ్రామంలోని మురికి నీరు ఒకే చోట చేరి ప్రధాన రహదారిపై తిరిగే వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. మురికి నీరు బయటికి వెళ్లడానికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రభుత్వ పాఠశాల పక్కలో మురికి నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు చేరి మధ్యాహ్నం విద్యార్థులు భోజన సమయంలో దుర్వాసం వెదజల్లుతోందని, దోమల బెడద తీవ్రంగా ఉండటం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుని మురికి నీరు బయటికి వెళ్లడానికి మార్గం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. దోమల నుంచి పంచాయితీ అధికారులు కానీ, వైద్య సిబ్బంది కానీ మురికి నీటిపై ఆయిల్‌బాల్స్ కానీ, పౌడర్‌కాని చల్లి విద్యార్థులను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం -ఉమా


ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం దృశ్యం

**బ్రహ్మన ముద్రం పిబ్రవరి 14 ప్రభాత వార్త, :** రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యంఅని ఉమా మహేశ్వరనాయుడు అన్నారు మండలంలోని బొమ్మగాని పల్లి గ్రామంలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మాట్లాడి జగన్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించారు చంద్రబాబు హయాంలో అమరావతి అభివృద్ధికి బాటలు వేస్తే జగన్‌వచ్చిన తర్వాత దానిని గాలికి వదిలేశారని అన్నారు.రైతుల పక్షపాతి ప్రభుత్వంఅని చెప్పే జగన్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం మానేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీరాములు,రాయల్ మంజు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ రావాలి అప్పుడే రైతులు బాగుపడతారు- ఉన్నం

ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం దృశ్యం

**బ్రహ్మసముద్రం పిబ్రవరి 14 ప్రభాతవార్త, :** సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ రావాలి అప్పుడే రైతులు బాగుపడతారని మాజి యంయల్ఎ ఉన్నం హనుమంతరాయుడు అన్నారు మండలంలోని ఎరడికెర,వెస్ట్ కోడిపల్లి గ్రామంలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మాట్లాడి జగన్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించారు చంద్రబాబు హయాంలో అమరావతి అభివృద్ధికి బాటలు వేస్తే జగన్‌వచ్చిన తర్వాత దానిని గాలికి వదిలేశారని అన్నారు.రైతుల పక్షపాతి ప్రభుత్వంఅని చెప్పే జగన్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం మానేసిందని అన్నారు.రైతులకు ఇన్సూరెన్స్ ఇవ్వడం మానేసి రైతులను అప్పుల ఊబిలో కూరుకుపోఏలా చేసిందని అన్నారు.పంఛాయితీ నిధులు ప్రభుత్వం తీసుకొని పంఛాయితీల అభివృద్ధి లేకుండా చేసిందని అన్నారు.గ్రామాలలో అభివృధి అన్నది కనుమరుగయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో యువనేత ఉన్న మారుతిచౌదరి సీనియర్ నాయకులు తదితరుల పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి ఏ మాత్రం నైతికత ఉన్నా రాజీనామా చేసి సిబిఐకు సహకరించాలి

### - తేదేపా నాయకులు

మాట్లాడుతున్న టిడిపి నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఏ మాత్రం నైతికత ఉన్న వెంటనే రాజీమానా చేసి ఆయన భార్య భారతి సిబిఐ విచారణకు హాజరు కావాలని మంగళవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం ఎ న్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో జగనాసుర రక్త చరిత్ర గోడపత్రికలను ఇతర నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ.. జగన్ బాబాయిని హత్య చేసిన విషయంలో లేనిపోని రాద్దాంతం చేసి చంద్రబాబునాయుడు కుటుంబంపై నింధలు వేసి సానుభూతి పొంది ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకున్నారన్నారు. ప్రస్తుతం వివేకానంద రెడ్డి కూతురు అభ్యర్థనతో పక్క రాష్ట్రానికి కేసు మారడంతో రాష్ట్రంలో అందరివేళ్లు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబం వైపు చూపుతున్నామని ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేసి సిబిఐ విచారణకు సహకరించాలని ఉమామహేశ్వర నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న టీడీపీ నేతలు

## జగనాసుర రక్తచరిత్ర పుస్తకావిష్కరణ - టిడిపి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

**హిందూపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని స్థానిక టిడిపి నాయకులు ఆవిష్కరించారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ పట్టణాధ్యక్షులు డిఇ రమేష్ అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ హత్యా రాజకీయాలతోనే వైసిపి అధికారంలోకి రావడానికి ప్రణాళిక చేసిందని అందులో వైఎస్ వివేకానందరెడ్డి హత్య, కోడికత్తి డ్రామా ఉదాహరణ అన్నారు. వివేకాను హత్య చేయించి టిడిపిపై ఆరోపణలు చేశారని, గుండె పోటుతో మృతి అని ఒకసారి, మరోమారు గొడ్డలితో చంపారని మరొకమారు ఆ పార్టీ నేతలు ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. తన తండ్రిని హత్య చేసిన కేసులో న్యాయం చేయాలని వేడుకున్న వివేకా కుమార్తెకు జగన్ మొండిచేయి చూపుతూ చెల్లికి న్యాయం చేయలేదన్నారు. అంతేకాకుండా కన్నతల్లి, సొంత చెల్లికి కూడా న్యాయం చేయలని జగన్‌ను రాష్ట్ర ప్రజలు ఎలా నమ్మాలని ప్రశ్నించారు. వివేకా హత్య కేసు ముద్దాయిలు వైసిపి నేతలే అన్న సమాచారంతో జగనాసుర పుస్తకం ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్‌చైర్మన్ జెపికె రాము, లాయర్ శివశంకర్, అమర్‌నాథ్, సుమోశీనా, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## 27 అడుగల ఏకశిల ఆంజనేయవిగ్రహం

### -18న భారీ ఊరేగింపుకు తరలిరండి

సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పి జిల్లా గౌరవాధ్యక్షులు

**హిందూపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** పట్టణంలోని దండురోడ్డులో వున్న శ్రీబైలాంజనేయస్వామి ఆలయం వద్ద 27 అడుగల ఏకశిల శ్రీఆంజనేయస్వామి రాతివిగ్రహం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని ఇందులో భాగంగా కుప్పం నుండి ఈ నెల 18న హిందూపురంకు విగ్రహం చేరుకుంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. 18న ఉదయం శ్రీసూగూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుండి ఈ ఆలయం వరకు విగ్రహంతో భారీ ఊరేగింపు వుంటుందని హిందూబంధువులు అందరూ తరలిరావాలని హిందూ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ ప్రతినిధులు నరసింహారెడ్డి, చౌడేష్, నాగరాజు, సిటీకేబుల్ వెంకటేష్, కౌన్సిలర్ శివకుమార్, వెంకటేష్, విశ్వహిందూపరిషత్ జిల్లా గౌరవాధ్యక్షులు చారుకీర్తి, వేదవ్యాస్, వైటిపి శ్రీనివాసులు, బిజెపి నాయకులు సురువు రామాంజినేయులు, చలపతి, మున్సిపల్‌మాజీచైర్మన్ విద్యాసాగర్, టికె బాబు, తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హిందూపురం ప్రాంతంలో మొట్టమొదటి సారి ఏకశిల హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. విగ్రహం ఊరేగింపు మహాశివరాత్రి రోజు ఉన్నందున ప్రతి ఒక్క హిందువు తరలివచ్చి ఊరేగింపులో పాల్గొనాలని కోరారు. ఆలయానికి చెందిన 4 ఎకరాల విస్తీర్ణంలో విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తుది మెరుగులు దిద్దిన తరువాత మే నెలలో విగ్రహ ప్రతిష్ఠ వుంటుందని వారు వివరించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు రండి

### -జిల్లా ఎస్‌పికి కమిటీ సభ్యుల ఆహ్వానం

ఎస్‌పికి మెమొంటో అందచేస్తున్న రథోత్సవ కమిటీ సభ్యులు

**లేపాక్షి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో వున్న దుర్గా, పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌ను రథోత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్ పర్యాటక పోలీసు కేంద్రాన్ని ప్రారంభించేందుకు మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎస్‌పితో మాట్లాడుతూ లేపాక్షిలో ప్రతి శివరాత్రికి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఎస్‌పికి తెలిపారు. ప్రధానంగా ఈ నెల 18న శివరాత్రి జాగారం, 19న శివపార్వతుల బ్రహ్మరథోత్సవం, 20న చండీయాగం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో రథోత్సవ కమిటీ సభ్యులు రామాంజినేయులు, రాంప్రసాద్, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, వెచ్చం రవీంద్రనాథ్, ఆనంద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా సైనికులకు ఘన నివాళులు.. కొవత్తులతో ర్యాలీ

కొవత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ శ్రేణులు

**కణేకల్లు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** పుల్వామా ఘటనలో అమరులైన సైనికుల ఆత్మకు శాంతి చేకూరాలని కణేకల్లు మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు వరకు వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించి అమరులైన సైనికుల పరోక్షంగా పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ. దుగ్గిరెడ్డి , వైసీపీ టౌన్ కన్వీనర్ తిమ్మసముద్రం కేశవ రెడ్డి, విలేకరుల సంఘం అధ్యక్షులు ఆంధ్రజ్యోతి గోవర్ధన్‌లతో యువత అఖిల్, చంద్రశేఖర్, తిమ్మప్ప, సాయి, బాబు, కుమార్ తదితరులు కొవత్తులు చేత బూని భారీ ర్యాలీ నిర్వహించి అమరులైన సైనికుల సేవలను స్మరించుకుంటూ మేరా భారత్ మహాన్ జై జవాన్ అంటూ అమరవీరుల త్యాగాలు దేశ ఔనత్యానికి ప్రతిక అంటూ శ్లోకాలు పాటిస్తూ ఆటోలో దేశ భక్తి గీతాలతో స్థానిక ఉరవకొండ రోడ్డు నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి అక్కడి నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు చేరుకుని సైనికుల సేవలను కొనియాడారు.

## ఉచిత గుండె వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### -కెఎస్‌సిసి మినిస్ట్రీస్ కింగ్ ఆఫ్ సాలేం

జమ్ములపాటి కిరణ్‌కుమార్

**రాయదుర్గంటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** ప్రముఖ వైద్య నిపుణుల చేత రాయదుర్గం పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద కెఎస్‌సిసి మినిస్ట్రీస్ కింగ్ ఆఫ్ సాలేం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కెయస్ క్రెస్ట్ చర్చి కళాశాల కింగ్ కిరణ్‌కుమార్ జమ్ములపాటి తెలిపారు. కావునా రాయదుర్గం పట్టణం, వివిధ మండల గ్రామాల్లో ఉంటూ గుండెకు సంబంధించి వ్యాధి, నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్లు తిరగడం , ఆయాసం , గుండెలో మంట, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం వంటి వ్యాధితో ఇబ్బందులు పడుతున్న వారందరూ మాస్కులు ధరించి ఉదయం 10 గంటలకు వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

### - మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** పట్టణంలో పలు ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, రైతు, కార్మిక సమస్యలపై నిరంతరం చట్ట సభల్లో గళం వినిపించే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిచాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ నాయకులతో కలసి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత వేసి శాసన మండలికి పంపాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో రాయలసీమకు అభివృద్ధి కోసం అనేక హామీలు ఇచ్చింది కానీ ఏ ఒక్కటి కూడా అభివృద్ధి చేయలేదు. ప్రధానంగా మన ప్రాంతాలలో నిరుద్యోగ, ఉద్యోగ, కార్మిక సమస్యలపై శాసన మండలిలో ప్రజాగళం వినిపిస్తామని చెప్పి ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని గెలిచిన అనంతరం ఇప్పటి వరకు కనిపించని పరిస్థితి లేదన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించాలి

### -మండల సర్వసభ్య సమావేశంలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారం-గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు అందించాలి-ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

అధికారులతో సమస్యలు తెలుపుతున్న సర్పంచు

**గోరంట్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు సమన్వయంతో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కృషి చేయాలని ఎంపిపి ప్రమీలమూర్తి, ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తాలు కోరారు. ఎంపిపి ప్రమీలమూర్తి అధ్యక్షతన మంగళవారం గోరంట్ల మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా ప్రగతిని మరియు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సభ్యులు హౌసింగ్ బిల్లులు, వెల్‌నెల్ సెంటర్ నిర్మాణం బిల్లులు పెండింగ్‌లో వున్నాయని వెంటనే మంజూరయ్యేలా చూడాలని సర్పంచు అశ్వర్థరెడ్డి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా మండల సర్వసభ్య సమావేశానికి ఉద్యానవనశాఖ, ఆర్‌అండ్‌బి, ఆర్‌టిసి, సోషల్ వెల్ఫేర్‌శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో వెంటనే షోకాజ్ నోటీసులు తప్పనిసరిగా అందించాలని వచ్చే మండల సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని జెడ్‌పిటిసి పాలె జయరాంనాయక్ ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తాను కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రంగనాయకులు మాట్లాడుతూ గోరంట్ల మండలంలో మూడు ప్రధాన రహదారులు వస్తున్నాయని రోడ్ల నిర్మాణాలకు అవసరమైన భూమిని సేకరించడం జరుగుతుందని రైతులందరికి తప్పనిసరిగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, డాక్టర్ సాయిసుప్రీత, మండల అగ్రి అడ్వైజరీ కమిటీచైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, ఎఒ మహబూబ్‌బాష, ఎపిఒ వరప్రసాద్, ఎపిఎం నారాయణ, సిరి కల్చర్ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపకర్‌వైజర్ రజిత, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## 21వ వార్డు మోతుకపల్లిలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు

### - పేదల ఆరోగ్య పరిరక్షణే బాలయ్య ధ్యేయం

వైద్య సేవలను పర్యవేక్షిస్తున్న టీడీపీ నేతలు

**హిందూపురం, ఫిబ్రవరి 14 ప్రభాత వార్త :** హిందూపురం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆరోగ్య రథం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా స్థానిక మోతుకపల్లిలో మంగళవారం వైద్య సేవలు ప్రజలకు అందించారు. వివిధ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాదాపు 300 మంది ఉచిత వైద్యసేవలు పొందారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ.. తెలుగు తేజం నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఎన్ఆర్ఐ అభిమానుల సహకారంతో సొంత నిధులను వెచ్చించి ఆరోగ్య రథం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా బాలయ్య పనితీరు ఉంటుందని అందుకోసం ఆయన ఉచిత కార్పోరేట్ వైద్యం అందిస్తున్నారన్నారు. ఆయన సేవలను నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, మోతుకపల్లి సీనియర్ నాయకులు ఆనంద్, కిష్టప్ప, సుధాకర్‌రెడ్డి, రామిరెడ్డి, చలపతి, రాజశేఖర్, శ్రీనివాసులు, నవీన్, తారక్ శివ, మధు, గోవింద్, కన్నయ్య, గోవింద్‌రెడ్డి, బెస్తకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఓపెన్ డే కార్యక్రమం

జూనియర్‌కళాశాల విద్యార్థులకు డిగ్రీకళాశాల వివరాలను తెలియజెబుతున్న ప్రిన్సిపాల్ డా.లక్ష్మయ్య

**బుక్కపట్నంరూరల్, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త :** కళాశాల ఉన్నత విద్య మంగళగిరి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 15, బుధవారం రోజున ఓపెన్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మయ్య ఓ పత్రికటనలో తెలియజేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రీకళాశాల మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు కళాశాలకు దగ్గరల్లో ఉన్న జూనియర్ కళాశాలలను సందర్శించ జరిగిందని, కావున కొత్తచెరువు, మామిళ్ళకుంట క్రాస్‌కళాశాలల్లోని సీనియర్‌విద్యార్థులు మరియు ఆయా కళాశాల సిబ్బంది కలసి బుక్కపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యాప్రమాణాలను, అలాగే కోర్సుల వివరాలు, అధ్యాపకుల నైపుణ్యాన్ని తెలుసుకోవడానికి వారిని సాదారంగా ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో అధ్యాపకులు డా.రవికుమార్, దస్తగిరి, ఓబయ్య, డా.ఆదినారాయణ, వెంకట క్రిష్ణయ్య, చంద్రమోహన్, ఆనంద్, రాజశేఖర్, వెంకటేశ్వర కుమార్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులకు వెంటనే బిల్లులు మంజూరు చేస్తాం

### - హౌసింగ్ డిఇ శంకర్ లాల్

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న హౌసింగ్ డీఈ శంకర్ లాల్

**కనగానపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలను పనులను మంగళవారం హౌసింగ్ డీఈ శంకర్ లాల్ పరిశీలించారు. 3 ఆప్షన్ కింద ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్న లబ్దిదారులతో డీఈ మాట్లాడుతూ.. ఇలా నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చేసేంఉదకు తాము సిద్దంగా ఉన్నామని లబ్దిదారలు ఆలస్యం చేయకుండా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని సకాలంలో బిల్లు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చిరంజీవి, హౌసింగ్, వర్క్ ఇన్స్పెక్టర్ షకీల్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - విఆర్ఎ సంఘం అధ్యక్షులు పెద్దన్న

డిఆర్ఓకు వినతిపత్రంసమర్పిస్తున్న విఆర్ఎలు దృశ్యం

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** విఆర్ఎలకు పేస్‌యాప్ తొలగించాలని, కనీన వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఎపి రాష్ట్ర విఆర్ఎల సంఘం అధ్యక్షులు పెద్దన్న డిమాండ్ చేశారు. మంగళవారం శిల్పారామంలో ఆ సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉన్నందున శాంతియుతంగా నిరసన తెలిపారు. విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న మాట్లాడుతూ, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26వేలు, డిఎ 300 ఇవ్వాలని, అర్హులైన విఆర్ఎలకు పదోన్నతులు కల్పించి అటెండర్ పోస్టుల్లో నియమించాలని, నామినీలుగా పని చేస్తున్న వారికి విఆర్ఎలుగా నియమించాలని, భూ సర్వేలో పాల్గొనే విఆర్ఎలకు టిఎతోపాటు డిఎ ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా విఆర్ఎలలో ఎక్కువమంది విద్యార్హత లేనందు పేష్ యాప్ ఉపయోగించుకునే పరిజ్ఞానం లేనందున ఆ యాప్ నుండి తమను మినహాయించాలన్నారు. రెవెన్యూ సేవలలో తమ పాత్ర కీలకమని, పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం లేకపోయిందని, ఇప్పటికైనా స్పందించాలని కోరారు. అనంతరం కోడ్ ఉన్నందున పరిమిత సంఖ్యలో కలెక్టరేట్‌లోని డిఆర్ఓ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు ప్రసాద్, గంగాద్రి, నాగరాజు, చిన్నఓబులప్ప, లింగప్ప, నాగప్ప, చిన్నయ్య, నరసప్ప, నరసింహులు, లక్ష్మి పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా పుస్తకపఠనం చేస్తే పోటీపరీక్షల్లో విజేతలు మీరే

అంతర్జాతీయ పుస్తక వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల దశ నుండే క్రమం తప్పకుండా పుస్తకపఠనం చేపబడితే పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలుస్తారని జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ పుస్తక వితరణ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో కొత్తచెరువులోని జడ్పి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలయందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులుచెన్నక్రిష్ణారెడ్డి,సుమనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులుక్రమం తప్పకుండా ప్రతి వారం నిర్వహిస్తున్న చదవంటే మాకిష్టం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జయరాం కోరారు. పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. కావున విద్యార్థులందరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు.

##

03ATP14_03ATP14.qxd 14-02-2023 PM 11:06 Page 1



## తెలుగుదేశం ప్రభుత్వంలో ఇసుక మాఫియా జరిగింది

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

తెలుగుదేశం ప్రభుత్వంలో ఇసుక మాఫియా జరిగిందని ఉపాధి హామి కౌన్సిల్ మెంబర్ వేమనాథరెడ్డి, రామయ్య, రామ్మూర్తిరెడ్డి, ముచ్చుకోట అమర్‌నాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అక్రమంగా ఇసుక తరలించారని, వైసిపి ప్రభుత్వంలో ప్రతి వైసిపి కార్యకర్త ఇసుక తోలుకోవాలంటేనే కష్టంగా వుందని అలాంటప్పుడు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మీద మీరు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎక్కడ ఎమ్మెల్యేకు మంచి పేరు వస్తుందోనని ప్రజలను మభ్యపెట్టి మీ ఉనికి కోసం ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు తెలుసుకుని నిజా నిజాలకు ప్రజలకు చెప్పాలే తప్పా ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఏమి సంబంధమని వారన్నారు. మీరు ఏది చెబితే అది కరెక్ట్ అనే రోజులు పోయాయని మీరు ఇసుకరీచ్‌కు వెళ్లి అధికారులను బెదిరించడం ఎంతవరకు సమంజసమన్నారు. మీ ఉనికి చాటుకోవడం కోసం ప్రజలకు తప్పుడు సమాచారం అందిస్తున్నారన్నారు. ఇప్పుడున్న ఇసుకరీచ్‌లు ప్రైవేటు సంస్థల ఆదీనంలో నడుస్తున్నాయని తెలుగుదేశం వారు కూడా కంపెనీతో మాట్లా డుకుని ఇసుక రీచ్ తెచ్చుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలిస్తున్నది జగన్ మోహన్‌రెడ్డి అని ఆయన కులమత బేధాలు లేకుండా అందరికి సరిసమానంగా చూసే వ్యక్తి అని మీలాగా మీ కార్యకర్తలకు న్యాయం చేసే ప్రభుత్వం కాదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కనీసం రోజుకు 20, 30 టిప్పర్లు వేణుగోపాల్‌రెడ్డి మరికొందరి చేత మీరు తోలించలేదా అన్నారు. అనవసరంగా ఎమ్మెల్యేకు సంబంధంలేని ఇసుక సంబంధించి ప్రజలకు అసత్యాలు చెప్పడం మీకే చెల్లిందన్నారు. పెద్దవడుగూరు లాగేనే వచ్చే ఎన్నికల్లో పెద్దపప్పూరు మిగిలిన మండలాల్లో కూడా అదే మెజార్టీ తీసుకువస్తామని వారు తెలిపారు.

## అమర సైనికులకు విద్యార్థులు ఘననివాళి

విద్యార్థులు కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

యాడికి విజన్ పాఠశాల, రాయలచెరువు గ్రామంలోని న్యూ వికాస్ ప్రైవేటు పాఠశాలలో మంగళవారం పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ఆధ్వర్యంలో పుల్వమా ఘటనలో అమరులైన సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారంటే దేశ సరిహద్దులో సైనికులు ప్రాణాలు పణంగా పెట్టి కుటుంబాలను వదిలి రక్షణగా వుండడమే అని ఉపాధ్యాయులు తెలిపారు. 2019 ఫిబ్రవరి 14న పాకిస్థాన్ తీవ్రవాదులు మన జవానులు ప్రయాణిస్తున్న బస్సును మానవబాంబు అమర్చుకున్న వ్యక్తి కారులో వచ్చి ఢీ కొట్టగానే 40 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారని, వారిని తలుచుకుంటూ ప్రతి సంవత్సరం బ్లాక్‌డే జరుపుకుంటున్నామని కరస్పాండెంట్ విశ్వనాథ్, రామకృష్ణ తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. సైనికుల ప్రాణత్యాగానికి గుర్తుగా విజన్ పాఠశాలలో 40 మొక్కలను విద్యార్థులు, ఎఎస్ఐ రామాంజినేయులు, పోలీసులు భూపతిరాజు, పవన్‌ల చేత నాటించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ రజిత, ఉపాధ్యాయులు యుగంధర్, బాలు, సాయి, మమత, గీత, అనిత, అమల, షకీలా, చంద్రకళ, యాడికి విజన్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అశ్వత్థం హుండీ లెక్కింపు

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని చిన్న పప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం అశ్వత్థంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నాల్గవ ఆదివారం తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలను మంగళవారం లెక్కించారు. ఇందులో మొత్తం 6,84,530 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం, కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గురప్ప, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామికి ఆకుపూజలు

**యల్లనూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఆంజనేయస్వామికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**యాడికి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

రమేష్ (ఫైల్‌ఫోటో)

మండలంలోని చందన గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. నాయిబ్రాహ్మణుడైన రమేష్ క్షురవృత్తితో తన కుటుంబాన్ని పోషించేవాడు. కాగా అతనికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఓబులేసు కోనలో రాళ్లను తొలగించిన టిడిపి మాజీ ఎంపిటిసి

**యల్లనూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

పనులు చేయిస్తున్న దృశ్యం

మండలంలోని బొప్పేపల్లి ఓబులేసు కోన వద్ద యల్లనూరు టిడిపి మాజీ ఎంపిటిసి దొడ్లో చిన్నరసింహులు జెసిబితో రాళ్లను తొలగించారు. కోనలో భక్తులు వంటవార్పు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన ఆయన సొంత ఖర్చుతో జెసిబి ద్వారా రాళ్లను తొలగించారు.

## వైభవంగా ధ్వజారోహణం కార్యక్రమం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరసా స్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం ధ్వజారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు శ్రీబుగ్గరామలింగేశ్వర సా స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మ వారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీసీతా రాములు, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి చిత్రగోపురం కార్య క్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్ యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, కమిటీ సభ్యులు రాఘవేంద్రా రెడ్డి, రమేష్, హరిప్రసాద్, భగీరథమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచు ఔదార్యంతో కల్వర్టు పనులు పూర్తి

**-ప్రజల సమస్యను పరిష్కరించిన సర్పంచు రామాంజులరెడ్డి**

గతంలో వున్న రహదారి, ప్రస్తుతం ఏర్పాటు చేసిన రహదారి

**యల్లనూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో తోటలకు వెళ్లే రహదారి సరిగాలేక కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజల సౌకర్యార్థం సర్పంచు రామాంజులరెడ్డి చొరవచూపి రహదారిని ఏర్పాటు చేయించి వారి సమస్యను పరిష్కరించారు. గతంలో ఈ రహదారి గుండా తోటలకు వెళ్లాలంటే నీరు నిల్వ వుండేది. అలాగే స్మశానవాటికకు వెళ్లాలంటే ఇలానే వెళ్లేవాళ్లు. ఈ రహదారిలో వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని సర్పంచు రామాంజులరెడ్డి ఒక కల్వర్టు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు సర్పంచుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. గతంలో కూడా చిత్రావతి నది ఉధృతంగా ప్రవహించి నదిలో పైపులు కొట్టుకపోతే సొంతంగా పైపులైన్ వేసి తాగునీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియచేశారు.

## వైసిపి ప్రభుత్వంలో దళితులకు భద్రత లోపించింది

**-ఎస్‌సి సెల్ జనరల్ సెక్రటరీ మల్లికార్జున**

మల్లికార్జున

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వంలో దళితులకు భద్రత లోపించిందని ఎస్‌సి సెల్ జనరల్ సెక్రటరీ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడేపల్లిలోని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి సమీపంలో ఎస్తేరురాణి అనే దళిత మహిళ అతి కిరాత ంగా చంపబడిందన్నారు. హై సెక్యూరిటీ వున్న తాడేపల్లిలోని ముఖ్యమంత్రి ఇంటి సమీపంలోనే ఈ ఘటన జరిగిందంటే భద్రత లోపించిందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదంటే తిరిగి చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో కూడా చాలా అక్రమాలు జరుగుతున్నాయని మళ్లీ తాడిపత్రి నియోజకవర్గం ప్రజలు జె.సి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే తప్పా దళితులకు న్యాయం జరగదని ఆయన పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి....

## నమ్మితే నవ్వులపాలు చేశాడు..!

అందజేసింది. సదరు చరవాణి నరేంద్రకు చెందినది కావడం, ఈ విషయం బహిర్గతమవడంతో అతను మోహం చాటేయడం ఈ దుశ్చర్యకు అతనే కారకుడని తెలిసిపోయింది. దీనిపై దండించడంలో భాగంగా మహిళా సిబ్బంది చరవాణిలో అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాడిపత్రిలోని పెన్నానది వంతెన వద్దకు చేరుకొని చోయికోస్ంకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.



మహిళా సిబ్బందితో వైద్యాధికారి స్వీకరించిన ఫిర్యాదు

**:అతన్ని ప్రేరేపించింది ఎవరో తెలియాలి..!**

నరేంద్ర ప్రవర్తనను బట్టి తమ పరువు తీయడానికి సహకరించింది అతనే అయినా ఈ చర్యల వెనుక ఏదో అదృశ్య హస్తం ఉందని మెజారిటీ సిబ్బంది పేర్కొంటున్నారు. సుదీర్ఘ సమయం పాటు సిబ్బంది, వైద్యాధికారులు విచారించినా ఈ తప్పు తానే చేశానని, తన వెనుక ఎవరూ లేరని, తనను క్షమించమని ప్రాధేయపడటం తప్ప మరో సమాధానం ఇవ్వకపోవడం విశేషం. దీంతో అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి, డీఎమ్‌అండ్‌హెచ్‌వోకు కొందరు సిబ్బంది ఫిర్యాదు చేయడంతో పాటు స్పందనలోనూ ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యను తెలుసుకోండి

మొదటిపేజీ తరువాయి....నియోజకవర్గం పరిధిలోని అన్ని పంచాయితీలు, కాలనీల్లో ఏప్రిల్ నెల 15వ తేదిలోపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు నిర్లక్ష్యంగా ఉండకుండా ప్రతి ఇంటికీ ఈ కార్యక్రమం ఉద్దేశ్యం తెలియజేయలన్నారు. గ్రామాల మండలాల వారీగా షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. మరోవైపు ఓటరు జాబితా మీద ప్రత్యేకంగా చర్చించారు. ఆధార్ కార్డు, ఓటర్ కార్డుతో అనుసంధానం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలని, ఓటర్ జాబితా వెరిఫికేషన్‌లో ఇంకా మెరుగైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు ఇదే కార్యక్రమంలోపట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డికి మద్దతుగా పాంప్లెట్‌ని రిలీజ్ చేశారు. ఈ పాంప్లెట్లు పేపర్లను రాప్తాడు నియోజకవర్గంలోని పట్టభద్రుల ఓటర్ జాబితాను ఆయా మండలాల కన్వీనర్లకు ముఖ్య నాయకులకు అందించారు. రాంభూపాల్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుగా వేసి గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే నాయకులు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యేపై కందికుంట అనుచిత వ్యాఖ్యలు తగవు

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజుమున్నీసా సాధిక్**

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**కదిరి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

కదిరి ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డిపై సోమవారం మీడియా సమావేశంలో టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజుమున్నీసా సాధిక్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసీపీ నాయకులు పరికి సాదిక్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతోనూ, విశ్వాసంతోనూ ఎమ్మెల్యే సిద్దారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయించి తనకు ఈ పదవిని కట్టబెట్టారన్నారు. తనతోపాటు తోటి కౌన్సిలర్లను కూడా ఆర్థిక సహకారంతోనూ ప్రజా బలంతోనూ తమ విజయానికి పరోక్షంగా ఎమ్మెల్యే సహకరించి తమకు ఈ పదవిని అందించారన్నారు. మాజీ ఎమ్మెల్యే కందికుంట ఎమ్మెల్యేపై అవాకులు చవాకులు పేల్చడం ఏ మాత్రం సబబు కాదన్నారు. తాము ఎమ్మెల్యేకు ఏ విధమైన ఆర్థికపరమైన లావాదేవీలు పెట్టుకోలేదని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించి ప్రజల బాగోగులు చూడాలని పరికి సాధిక్ హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో కౌన్సిలర్లు ఖాసిం, ఎంఎన్ ఫయాజ్, పిచ్చిలి శంకర, మురళీ, షాను, జీలాన్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిన హరీష్ పాఠశాల విద్యార్థులు

విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందిస్తున్న ప్రిన్సిపాల్ కిరణ్

**కదిరి టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

కర్ణాటక రాష్ట్రంలోకి చిక్కబళ్లాపురం జిల్లా గౌరిబిదనూరు పట్టణంలోని చంద్రశేఖర్ నేతాజీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటా పోటీల్లో హరీష్ పాఠశాల విద్యార్థులు తమ చట్టా చాటారు. 7వ తరగతి చదువుతున్న జశ్వంత్‌రెడ్డి, వైట్‌బెల్టు కటాస్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించారు. అలాగే 6వ తరగతి చదువుతున్న లవన్‌కుమార్, శివశంకర్, కుశాల్‌కుమార్, అభిషేక్‌లు సిల్వరు, బ్రౌంజ్ మెడల్ సాధించారు. గెలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే ఉత్తమ శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ అక్బర్ అలీని విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

**- టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్ బాబు**

సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందిస్తున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

**కదిరి టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించాలంటూ సోమవారం కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపిపట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్‌బాబు, టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి రెడ్డెప్ప, శ్రీనివాసులు, ప్రేమలత, ఎంఎన్ విశ్వనాథ్‌లు మాట్లాడుతూ.. ఎస్సీ కార్పోరేషన్, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులనుప్రస్తుత ప్రభుత్వం దారి మళ్లించి దుర్వినియోగం చేసిందన్నారు. దళిత అభివృద్ధి సంక్షేమం కోసం గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 27 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. వాటిని మరల పునరుద్ధరించాలని ఆర్డిఓ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అంజదేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు మునికుమార్, చిన్నప్ప, చంద్ర, తిరుపాల్, కళ్యాణ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డా.మధన్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

డా.మధన్‌ను సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

**కదిరి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

కదరి పట్టణంలోని ప్రముఖ చిన్నపిల్లల సివి మధన్‌కుమార్ చేసిన సేవలు చిరస్థాయిగానిలిచిపోతాయని కదిరి వైసీపీ పట్టణ అధ్యక్షులు కెఎస్.బాబుద్దీన్, వైసీపీ లీగల్ సెల్‌రాష్ట్రప్రధాన కార్యదర్శి లింగాల లోకేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో చాలా విపత్కర పరిస్థితుల్లో 10వేల మందికిపైగా ప్రజలకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా వైద్య సలహాలు డా.మధన్ అందించడం జరిగిందన్నారు. 100 మందిచిన్నపిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేశారన్నారు. అలాగే రోటరీ క్లబ్ ద్వారా అనేక వైద్య సేవలను అందించినందుకు అతని విశిష్ట సేవలను గుర్తించి గోవా రాష్ట్రంలోని గ్లోబుల్‌ట్రస్టు సంస్థ వారు భారతీయ సేవా రత్న అవార్డును బహుకరించి సత్కరించడం కదిరి పట్టణానికి గర్వకారణం అని తెలిపారు. ఈ సందర్భంగా డా.మధన్‌కుమార్‌ను పద్మశాలి సంఘం నాయకులు నాగమల్లు, కౌన్సిలర్ మహబూబ్‌బాషా, మాజీ ఎంపిపి మోహన్‌రెడ్డి, మస్తాన్‌ఖాన్, జీలాన్, పవన్‌కుమార్‌రెడ్డిలు దుశ్శాలువాతో సత్కరించారు .

## 18న బుచ్చమ్మతల్లి ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు

**యల్లనూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

మండలంలోని మేడికుర్తి గ్రామంలోని బుచ్చమ్మతల్లి ఆలయం వద్ద ఈ నెల 18వతేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవితచరిత్ర నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సర్పంచు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై నాటక ప్రదర్శన విజయవంతం చేయాలని ఆయన కోరారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం వుంటుందని తెలిపారు.

## పథకాల అమలుపై సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ఈటె రాము

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపిపి ఈటెరాము అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల అమలు తీరుపై మండల స్థాయి అధికారులతో చర్చించడం జరిగింది. మండలంలోని వివిధ సమస్యలపై అధికారులతో ఆరా తీయడం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి రెవెన్యూ, ఆర్ అండ్ బి, మైనర్ ఈరిగేషన్, ఆర్‌టిసి, పిఆర్ డిపార్ట్‌మెంట్ అధికారులు గైర్హాజరు అవ్వడంతో అసహనం వ్యక్తం చేశారు. అధికారులు సమావేశానికి రాకపోతే గ్రామాలలో నెలకొన్న సమస్యలు ఎవరితో చర్చించాలని ప్రశ్నించడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కేశవరెడ్డి, సంపూర్ణ, ఎంపిటిసిలు మగు భ్లీ, ఆసం లక్ష్మిదేవి, సరస్వతి, కొత్తరంగారెడ్డి, తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుబహాన్, సర్పంచ్‌లు అంజినమ్మ, ఈటె రాధ, దిల్షాద్, భారతమ్మ, చంద్రకళ, నాగ మునీశ్వరనాయుడు, వల్లెపు వెంకటేష్, వాటర్‌షెడ చైర్మెన్ బయారెడ్డి, ఎంపిడిఓ ఆదినారాయణ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలి

**- ఎంపిపి రమణారెడ్డి**

సర్వసభ్య సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

**నల్లచెరువు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు మంగళవారం ఎంపిపి రమణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. అన్ని శాఖ అధికారులు హాజరై ప్రభుత్వ పథకాలు వాటి అమలు తీరును వివరించారు. ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలన్నారు. ఓరువాయిలోని విద్యుత్ సమస్యను ఏఈ వాగ్దేవి దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను వెంటనే పరిక్షించాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ మద్దయ్య వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్య రాకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య ఆయా పంచాయతీలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్‌లు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ అధికారులకు సూచించారు. సర్వసభ్య సమావేశానికి జెడ్పిటిసి అనితమ్మ, అన్ని శాఖ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు తల్లిమృతి

**- నివాళులు అర్పించిన కందికుంట వెంకటప్రసాద్**

పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న కందికుంట వెంకటప్రసాద్

**నల్లచెరువు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దయల్లంపల్లికి చెందిన టిడిపి సీనియర్‌నాయకులు అశ్వత్ నాయుడు తల్లి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ మృతురాలి స్వగృహానికి చేరుకొని పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలిపారు. నివాళులు అరిపంచిన వారిలో జొన్న రామయ్య, షాకీర్, టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపిపి మాబు సాహేబ్, లక్ష్మిపతినాయుడు, ఎద్దుల అంజినప్ప, దేవళం వేణు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన గోనుగుంట్ల

**-బాధితులకు ఆర్థిక సాయం అందచేత**

ఆర్థిక సాయం అందచేస్తున్న గోనుగుంట్ల

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

మండలంలోని కొండగట్టు గ్రామానికి చెందిన రైతు హరి వ్యవసాయం చేస్తుండగా కాలుజారి కిందపడడంతో కాలికి బలమైన గాయాలయ్యాయి. రైతు హరి అనంతపురంలోని వైఎస్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆయనను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. అదేవిధంగా రాళ

04ATP14_04ATP14.qxd 14-02-2023 PM 10:28 Page 1



# ఈ చర్యలు దేనికి సంకేతం..!

## : ఆ పార్టీ జోక్యం శృతిమించుతోందంటున్న ఉద్యోగులు - వ్యవస్థలో లోపాల పరిశీలనకే అంటున్న భాజపా

తాడిపత్రి, ప్రభాతవార్తః నియోజకవర్గంలోని యాడికి మండల ంలో భాజపా నాయకుల అత్యుత్సాహంపై పలు విమర్శలు వ్యక్తమ వుతున్నా యి. ఇటీవల కొద్ది రోజులుగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరచుగా అంగ న్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను సందర్శిస్తూ అక్కడి నిర్వహణ తీరు, నాణ్యతా ప్రమాణాల పాటింపుపై పలు రకాల అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థల నిర్వ హణపై తల్లిదండ్రుల నుంచి గాని, విద్యార్థుల నుంచి గాని ఫిర్యా దులొచ్చినా, ఆరోపణలు వచ్చినా సంబంధిత అధికారులు, లేదా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనిపోవడం రాజకీయ పార్టీల బాధ్య తగా పలువురు భావిస్తుంటారు. అయితే ఇక్కడ నేరుగా రాజకీ య పార్టీల క్షేత్ర స్థా యి నాయకులు, కార్యకర్తలు ఆయా విద్యాస ంస్థల్లోకి ప్రవేశించి అక్కడి ఉద్యోగులను, సిబ్బందిని నిలదీయ డం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సంస్థల సేవలను ప్రశ్నిం చడానికి ప్రతి పౌరునికి హక్కు న్నప్పటికీ ఇలా ఏ ఫిర్యాదులు లేకపోయినా పరిశీలనల పేరుతో తరచూ రావడం తమ విధులకు ఆటంకం కలిగించడ మేనని పలువురు ఉద్యోగులు పేర్కొంటున్నారు. తమ పనితీరును పరిశీలించ డానికి, ప్రశ్నిం చడానికి ఒక అధికారిక వ్యవస్థ ఉండగా ఇలా రాజకీయ పార్టీ లు పరిశీలనల పేరుతో జోక్యం చేసుకోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

కేజీబీవీలోకి ప్రవేశించడానికి వేచిచూస్తున్న భాజపా నాయకులు

గేటులోపల నుంచే వారిస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు

వ్యవస్థల పని తీరు సక్రమంగా లేకపోవడం తోనే ప్రజల కోరిక మేరకు తాము ఆయా సంస్థలను సందర్శిస్తున్నామని భాజపా నాయకులు పేర్కొంటు న్నారు. యాడికి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోకి భాజాపా నా యకులు మంగళవారం ప్రవేశిస్తుండగా వారిని ఆ విద్యాలయ ఉపాధ్యా యులు అడ్డుకోవడం, ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని రమ్మని పేర్కొన డం చర్చనీయాంశంగా మారింది. గేటు లోపల సిబ్బంది, వెలుపల భాజపా నాయకులు వాగ్వాదం చేసుకోవడం సర్వత్రా చర్చకు దారితీసింది.

# యువగళం పాదయాత్రలో బికె

పెనుకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్ యక్షులు బికె.పార్థ సారథి మంగళవారం పాల్గొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నారాయణపురం మండలం విత్తలతడుకు నుంచిజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోందని, ఈ జగన్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా 400 రోజులు, 4వేల కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేస్తామని తెలిపార. ఈ పాదయాత్రలో కర్షకులు, కార్మికులు, మహిళలు తమ సమస్యలను లోకే ష్ దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. ప్రతి చోట ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారని తెలిపారు. ఈ జగన్‌ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. జగన్‌పాదయాత్ర చేస్తున్నప్పుడు నారా చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా సహకరించారని, ఈ రోజు నారా లోకేష్ పాద యాత్రకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయని అన్నా రు. జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలన అంతం చేసేందుకు ప్రజ లు, ఉద్యోగులు సిద్ధంగాఉ న్నారని చెప్పారు. నారా లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి జగన్ భయపడు తున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

నారా లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేస్తున్న బికె.పార్థసారథి

# అనంతపురం పోలీస్ లైబ్రేరీ గ్రూప్-I మెయిన్స్‌కు ఉచిత కోచింగ్‌ప్రారంభం

## - జిల్లా ఎస్పీ సారధ్యంలో స్ట్రాటెజీ, మెంటర్షిప్ తరగతులను ప్రారంభించిన కళ్యాణదుర్గం, అనంతపురం ఆర్డిఓలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అనంతపురం పోలీస్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ కమ్ డిజిటల్ లైబ్రేరీలో ఏపిపిఎస్సీ గ్రూమ్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి ఉచిత కో చింగ్, టెస్ట్ సిరీస్ ప్రారంభించారు. 2018 ఏపిపిఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో స్టేట్ టాపర్లుగాన ఇలిచినప్రస్తుత కళ్యాణదుర్గం, అనంతపురం ఆర్డిఓలు నిషాం త్‌రెడ్డి, మధుసూధనరావుల స్టటెజి, మెంటర్షిప్ తరగతులు, టెస్ట్ సిరీస్‌లను మంగళవారం ప్రారంభించారు. ఉచిత కోచింగ్‌కు విచ్చేసిన అభ్యర్థులతో ము ఖాముఖి మాట్లాడారు. మొత్తం 30 మందికి గ్రూప్-1 మెయిన్స్‌కు విగ్లోరి ఇ న్సిట్యూట్ సహకారంతో ఉచిత కోచింగ్ ఇస్తున్నామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

**గురువుగా మారిన జిల్లా ఎస్పీ :** జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కిరప్ప కాగినెల్లి ఈ సందర్భంగా గురువుగామారారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో కీలకమైన ఎస్సే పేపర్‌లోనిప్రశ్నకు రాసే సమాధానాలు నిర్దేశిత సమయంలో ఎలా పూర్తి చేయాలో, పాటించాల్సిన విధానాలు, మెళకువలు సూచించారు. మం చి మార్కులు సాధించేందుకు అవసరమైన సూచనలు, అనుభవాలు పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, టెక్నికల్ విభాగం ఎస్సై సు ధాకర్ యాదవ్, ఆర్ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠాలను బోధిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

కార్యక్రమంలో పాల్గొన్న గ్రూప్-I మెయిన్స్ అభ్యర్థులు

# సేవాఘడ్‌లో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

గుత్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

బంజారాల ఆరాధ్యదైవం అయిన సంత్‌సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గుత్తి మండలం చెర్లో పల్లి గ్రామ పరిధిలో వున్న సేవాఘడ్ ఆయన జన్మస్థానం కావ డంతో గత రెండు దశాబ్దాలుగా సేవాలాల్ ఉత్సవాలను కమిటీ ఆధ్ వర్యంలో ఘనంగా నిర్వ హిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జగదాం బమాతకు, సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, మహామంగళహారతి, మహాని వేదన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిం చిన పల్లకిపై ఊరేగింపు నిర వ్హించారు.

ఈ సందర్భంగా గంగ పూజ, గంగహారతి, గోపూ జ, ధ్వజా రోహణ, ధ్వజరోహణప తాకావి ష్కరణ గావించారు.ట్రస్ట్‌బోర్డు చైర్మన్ జగ న్నాథరావు జ్యోతిప్రజ్వలన చేసి ఉత్స వాలను ప్రారంభించారు. ఉత్స వాల ను పురస్కరించుకుని అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, వైకాపా జిల్లా కార్యదర్శి గాదెలిం గేశ్వరబాబు, తదితరులు మహారాజ్ విగ్ర హానికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ సేవాలాల్ మహారాజ్ బంజారాలా జాగృతికి చేసిన బోధనలు వివరిం చారు. దాదాపు వెయ్యి మందికిపైగా భక్తులు మాలదారణ విరమించారు. అనంతరం భజన మండలిచే సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా డిఎస్పి నరసింగప్ప ఆధ్వర్యంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు బందోబస్తు నిర్వహించారు. గుత్తి, గుంతకల్లు తహశీల్దార్లు మహబూబ్‌బాష, రాముతో పాటు పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, అగ్నిమా పకదళ సిబ్బంది, తదితరులు ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు.

సేవాలాల్ మహరాజ్ ఆలయం

ఎంపి రంగయ్య పూజలు చేస్తున్న దృశ్యం

# ఆ భోజనం మాకొద్దు బాబోయ్...!

## 1127 మందికి గాను తింటుంది సగం మంది విద్యార్థులే - మిగిలిన వారంతా ఇళ్లు, హాస్టల్ నుంచి క్యారీ తెచ్చుకుంటున్న వైనం వారంలో ఐదు రోజులు ఇదే పరిస్థితి - ఇదీ కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పరిస్థితి - విచారణకు ఆదేశించిన జిల్లా విద్యాశాఖ అధికారి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

జగనన్న గోరుముద్ద పథకం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు మాకొ ద్దు బాబోయ్ అంటున్నారు. వెయ్యి మందికి పైగా ఉన్న పాఠశాలలో కేవలం సగం మంది విద్యార్థులు మాత్రమే తింటున్నారు. మిగి లిన వారిలో కొందరు ఇంటి నుంచి, హాస్టల్ నుంచి క్యారీ తెచ్చుకుం టున్నా రు. మిగిలిన మరి కొందరు పస్తులుంటున్నారు. వారంలో ఐదు రోజు లు ఇదే పరిస్థితి ఉంటుండ టం గమనార్హం. అనంతపురం పట్టణంలో సప్తగిరి సర్కిల్ సమీపం లో ఉన్న కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 3 నుంచి 10వ తరగతి వరకు 1127 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఇస్కాన్ సంస్థ ద్వారా అందిస్తున్నారు. అన్ని పాఠశాలలకు ప్రభుత్వం ఒకే మెనూను అమలు చేస్తుంది. అయితే ఇస్కాన్ సంస్థ ద్వారా సరఫరా చేస్తున్న భోజనంలో శుక్రవారం అన్నం, పప్పు తప్ప మిగిలిన రోజుల్లో భోజనం లో ఉప్పు, కారం ఉండకపోగా, స్వీట్‌గా ఉంటుండటం వలన ప్రతి రోజు 500 నుంచి 700 మంది విద్యార్థు లు మాత్రమే తింటున్నారు. మిగిలిన 500 మందిలో కొంద రు ఇంటి నుంచి, మరి కొందరు హాస్టల్ నుంచి క్యారీ తెచ్చుకుంటున్నారు. ఇంకొందరు స్వంత డబ్బులతో ఫాస్ట్‌ఫుడ్ (కల్తీ) తెచ్చుకొని తింటున్నారు. ఇంకొందరు అయితే అంగట్లో తినుబండరాలు కొనుక్కొని తిని నీళ్లు త్రాగి సాయంత్రం 4 గంటల తర్వాత వారి వారి ఇంటికి వెళ్ళి భోజనం తింటు న్నారు. వారంలో ఐదు రోజులు ఇదే పరిస్థితి. ఈ పరిస్థితి గత కొన్ని నెలలు గా వుంది. ఈ పాఠశాలకు తాజాగా యండిఎం స్టేట్ అబ్జర్వర్ వచ్చినప్పుడు సగం మంది విద్యార్థులు ఇస్కాన్ భోజనం తినడం లేదనే విషయాన్ని గుర్తించి విద్యార్థులకు కావాల్సిన విధంగా భోజనం తయారు చేయించాలని హెచ్ఎంకు సూచించినట్లు సమాచారం. అదే విధంగా అనంతపురం ఆర్డీవో మధుసూధన్ కూడా ఆ పాఠశాలకు ఇటీవల వెళ్ళినప్పుడు ఇస్కాన్ భోజనం మాకొద్దని, మార్చాలని పలువురు విద్యార్థులు కలిసి కోరడం జరిగింది. ఇందుకు ఆర్డీవో స్పందించి ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా ఇటీవల తనిఖీకి వెళ్ళిన అప్పటి ఇన్‌చార్జ్ డీఈవో-ఏడీ క్రిష్ణయ్య కూడా సగం విద్యార్థులు భోజనం తినడం లేదనే విషయాన్ని గుర్తించారు. దీనిని బట్టి చూస్తే ఇస్కాన్ భోజ నాన్ని ఎం త మంది విద్యార్థులు మాకొద్దు బాబోయ్ అంటున్నారో స్పష్టంగా అర్థం అవు తుంది. శుక్రవారం తప్ప మిగిలిన ఐదు రోజులు ఇస్కాన్ భోజ నాన్ని సగం మంది విద్యార్థులకుపైగా తినడం లేదన్న విషయం ఆ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులకు కూడా తెలుసు. తమకు ఇస్కాన్ భోజనం వద్దని పలువురు విద్యార్థులు కూడా లెటర్లు వ్రాయడం జరిగింది. అయినా హెచ్ఎం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. దీంతో నేటికి సగం మంది విద్యార్థులు ఇళ్ళు, హాస్టల్ నుంచి క్యారీ తెచ్చుకుంటున్నారు. మరి కొందరు పస్తులుం టున్నారు. ఇదే పరిస్థితి అనంతపురం పట్టణంలో చాలా పాఠశాలల్లో ఉన్నట్లు సమాచారం. ప్రతి రోజు ఎంత మంది వి ద్యార్థులు మధ్యాహ్నం భోజనం తింటు న్నారో సంబంధిత యాప్‌లో హెచ్ఎంలు అప్ లోడ్ చేస్తున్న వివ రాలను పరిశీలిస్తే వాస్తవాలు భయ టపడే అవకాశం వుంది. కనీసం ఇప్ప టికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి రోజూ అందరూ విద్యార్థులు పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం కడుపునిండా తినేలా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థులతో పాటు వారి తల్లిదం డ్రులు కోరుతున్నారు.

ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం తింటున్న విద్యార్థులు

విద్యార్థులు తిన కపోవడంతో మిగిలిపోయిన భోజనం

హెచ్ఎంని విచారిస్తున్న డీవైఈవో పద్మప్రియ

**విచారణకు ఆదేశించిన డీఈవో :** అనంతపురంలోని కెఎస్ఆర్ హైస్కూల్లో ప్రతి రోజు మధ్యాహ్నం దాదాపు సగం మంది విద్యార్థులు భోజనం తినడం లేదన్న విషయం తన దృష్టికి వచ్చింది. దీనిపైన అనంతపురం డీవైఈవోతో విచారణ చేయిస్తున్నాము. విచారణ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాము.

**కెఎస్ఆర్ హైస్కూల్లో డీవైఈవో విచారణ :** డీఈవో ఆదేశాల మేరకు అనంతపురం డీవైఈవో పద్మప్రియ మంగళవారం మధ్యాహ్నం కెఎస్ఆర్ హైస్కూల్‌కి వెళ్ళి మధ్యాహ్నం ఎంత మంది విద్యార్థులు భోజనం తిన్నారు, ఎంత మంది తినలేదు. అందుకు కారణాలను హెచ్ఎం, టీచర్లతో విచారిం చారు. అదే విధంగా విద్యార్థులను కూడా విచారించారు. దీనిపై విచారణ చేసి నివేదికను డీఈవోకు అందజేస్తానని డీవైఈవో తెలిపారు.

## నేటి నుంచి ఏపిటిఎఫ్ ఆందోళన బాట

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర క మిటీ పిలుపు మేరకు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేది నుంచి ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో బాట పడుతున్నట్లు ఆ సంఘం అనంతపురంజిల్లా అధ్యక్షులు వెంకటేష్, ప్రదాన కార్యదర్శి సిరా జుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఏపిటిఎఫ్ నాయ కులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేయాలని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఆందోళన చేస్తామన్నారు.

# ఎస్కేయూలో విద్యార్థినిపై వేదింపులు

ఎస్కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల మూడవ సంవత్సరం విద్యార్థినులు శంకర్‌నాయక్ అనే పూర్వ విద్యార్థి వేధిస్తున్నారం టూ వైస్‌ఛాన్స్ లర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఈ విద్యార్థి 2015-17 సంవత్సరంలో పొలిటికల్ సైన్స్ విభాగంలో తన సహచర విద్యార్థిని ప్రేమించమని వేధిం చడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ అంశంపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సదరు విద్యార్థి వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం పేరు చెప్పుకుని వర్సిటీలో ప్రతి ప్రోగ్రామ్‌కు హాజరవుతూ ఉంటాడన్నారు. విసి ప్రోగ్రామ్స్ అన్ని ఫేస్‌బుక్‌లో పోస్టు చేస్తూ ఉంటార న్నారు. ఈ విద్యార్థిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సదరు విద్యార్థి వేదిస్తు న్నారంటే ఫార్మసీ మూడో సంవత్సరం విద్యార ఉథలు ఫిర్యాదు చేయడంతో ఈ అంశం వెలుగులోకి వచ్చిం ది. వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించి నట్లు సమాచారం. గతంలో పొలిటికల్ సైన్స్ విభాగంలో విద్యార్థిని వేదించడంతో ఆ విద్యార్థి తల్లిదం డ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై యూనివర్సి టీలో అప్పట్లో పెద్ద దుమారం రేగింది. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని యూని వర్సిటీలో విద్యార్థులు పేర్కొంటున్నారు.

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ

# ఎస్కేయూలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి

ఎస్కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీసేవాలాల్‌మహారాజ్ 284వ జయంతిని పురస్కరించుకుని యూనివర్సిటీ ముఖద్వారం వద్ద యూనివర్సిటీ అధికారులు, విద్యార్థులు సేవాలాల్ మహా రాజ్ పటంకు పూలమాలలు వేసి జయంతి వేడుకను ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎ స్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ జయంతిని జరుప ుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సేవాలాల్ మహారాజ్ ప్రబోధ నలను స్ఫూర్తిగా తీసుకుని గిరిజనులు అందరూ సమైక్యంగా ఉండి, చైతన్య మైన ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతూ ఇతరుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జుననాయక్, యూని వర్సిటీ అధికారులు కె.శ్రీరా ములు నాయక్, లక్ష్మి రాం నాయక్, రామానాయక్, మంజునాయక్, నాగేనాయక్, రమా నాయక్, విద్యార్థులు రాజునాయక్, మోతి లాల్‌నా యక్, సాయినాయక్ చరణ్‌సి ంగ్ నాయక్, మనోజ్‌నాయక్, హరిలాల్ నాయక్ వెంకటేష ్ నాయక్, రంగ తదితర విద్యార్థులు, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# దామోదర సంజీవయ్య 102వ జయంతి కార్యక్రమం

ఎస్కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భారతదేశంలోని మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 102వ జయంతోత్సవాలు ఎస్కేయూలో ఎన్ఎస్‌యుఐ, రాష్ట్ర యూనివర్సిటీ కన్వీనర్ యనమల ప్రసా ద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వారం శ్రీ కృష్ణదేవరాయల యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద ఆయన చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి బాణా సంచాలతో సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా యనమల ప్రసాద్ మాట్లాడుతూ.. దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా, కల9ఉ్లరు మండలం పెద్ద పాడులో మునెయ్య, సుంకలమ్మ అను దంపతులకు 14 ఫిబ్రవరి 1921 సంవత్సరంలో నిరుపేద కుటుంబం లో జన్మించాడన్నారు. కష్టపడి చదివి రేషన్ గుమస్తా ఉద్యోగం నుంచి అధ్యా పకుడిగా, న్యాయవాదిగా ఆయ న పలు వృత్తులు చేపట్టా డన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు ఎన్.అరుణ్ కుమార్, మారెన్న, ముత్యాలు, ఆంజినేయులు, నగే ష్, రాజ మోహన్‌రావు, బాలు నాయక్, సునీల్, జాఫర్, అబ్దు ల్, చంద్రబాబు, గోపాల్ స్టీఫె న్, సురేష్, అశోక్, వినోద్, భాస్కర్‌నాయక్, సుబ్బు, గో వర్ధన్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దామోదర సంజీవయ్య 102వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# కొనలేం.. తినలేం.. ప్రజల ఆవేదన

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ఏమీ కొనలేక తినలేక పోతున్నామని, ప్రభుత్వం ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో తీసుకుంటోందని.. నాలుగవ డివిజన్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నాలుగో డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఇంటింటికీ కరఎ త్రాలు అందించి.. ప్రభుత్వ వైఫలాయలను ప్రజలకు వివరించాఉ. ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఇంటిగుత్త, కరెంటు బిల్లులు, వంటగ్యా స్ ధరలు విపరీతంగా వైసీపీ ప్రభుత్వం పెంచేసిందని.. ఒక్క అవకాశం ఇస్తే ప్రజల నడ్డి విరుగ్గొడుతున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతా మని ఈ సందర్భంగా మహిళలు పేర్కొన్నారు. ఈ విధంగా ధరలు పెంచుకు ంటూ పోతే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలు గుదేశం పార్టీ శ్రేణులు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నగరా నికి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. నాలుగేళ్ల ఈ వైసిపి ప్రభుత్వంలో నగర ప్ర జలకు ఏం చేశారో.. చెప్పాల న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల సమ స్యల పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మా జీ డిప్యూటీ మేయర్ గంపన్న, దేవళ్ల మురళీ, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, సిమెంట్ పోలన్న, స్వామి దాస్, ముక్తియార్, దలవాయి వెంకటనారాయణ, సంఘ తేజస్విని, వడ్డే సరల, రాయల్ రఘు, శ్రీధర్, నారాయణస్వామి యాదవ్, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, ముబారక్, దిల్‌కుష్ మున్నన్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌చౌదరి, సున్నం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

# ఘనంగా ఆలూరు సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించిన వైసీపీ నాయకులు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ విద్య శాఖ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి జన్మది న వేడుకలను మంగళవారం వైకాపా నేతలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు మారుతినాయుడు, గువ్వల శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంతోపాటు రాకేష్ వృద్ధాశ్ర మంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలూరు సాంబశివారెడ్డి సామాన్య రైతు కుటుంబంలో జన్మిం చి స్వశక్తితో ఉన్నత స్థాయికి చేరుకుని ఎస్ఆర్ఐటి విద్యా సంస్థల ద్వారా వేలాది మంది విద్యార్థులకు విద్యను అందించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులుగా విద్యా భివృద్ధికి తోడ్పాటు నందిస్తున్నా రని పేర్కొ న్నారు. కార్యక్రమం లో కార్పోరేటర్ సైఫుల్లాబేగ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నరేం ద్రనా థ్‌రెడ్డి, శింగనమల నియో జకవర్గ సోష ల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, వైసీపీ నేతలు రాదాకృష్ణ, నవీన్ కుమార్, సాయికిరణ్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, నితిన్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న వైసీపీ నేతలు

## వికలాంగురాలని హత్య చేసిన నిందితున్ని అరెస్టు చేయాలి

### - విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న డిమాండ్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

గుంటూరు జిల్లా తాడేపల్లి సీఎం ఇంటికి కూతవేటు దూరం లో నివాసం ఉంటున్న వికలాంగు రాలును గంజాయి మత్తులో ఉన్న రాజు అనే యువకుడు వికలాం గురాలు ఇంటిలో ఒంటరిగా ఉన్న దని గమనించి ఆమె ఇంటి లోకి చొరబడి అత్యాచారం చేసి హత్య చేశాడని ఆయన అన్నారు. విహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్నవిలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వికలాంగులపై దాడులు వికలాంగుల మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించు కోకపోవడం చాలా హేయమైనటువంటి చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ నాయకులు శ్రీరాములు, వెంక టేష్, దళిత సంఘం నాయ కులు ఆంజినేయులు, సిద్దప్ప, జగన్నాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న డిమాండ్

## డిగ్రీ